తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

17 జూన్ 2026

హైదదాబాద్

సంపుటి: 01 | సంచిక: 168


పేజీలు: 08 | ధర: ₹5.00

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

## ఉద్యోగులకే కాదు 'విద్యార్థులకూ' క్రెడిట్ స్కోర్ ముఖ్యమే!




హోమ్, కార్, ఎడ్యుకేషన్, బైక్ ఇలా ఏ రకమైన లోన్ కావాలన్నా బ్యాంకులు చూసే మొదటి పాయింట్ క్రెడిట్ స్కోర్. ఇది మంచిగా ఉంటే రుణాలు తొందరగా మంజూరవుతాయి. అయితే కేవలం ఉద్యోగులు మతం కాదు విద్యార్థిగా ఉన్నప్పుడు కూడా మెరుగైన క్రెడిట్ స్కోరును బిల్డ్ చేసుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు అనేక అవసరాలకు రుణాలు పొందాలంటే, అది క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉన్న వారికి మాత్రమే సాధ్యం అంటున్నారు. దీనివల్ల వారు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందీ లేకుండా సులభంగా ఆర్థిక సహాయం పొందే అవకాశమంటుందింటున్నారు. మరి విద్యార్థులు క్రెడిట్ స్కోరును పెంచుకోవడానికి ఎంతంటి టిప్స్ పాటించాలో ఈ స్టోరీలో



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్యం- 'ఐదు రూపాయల డాక్టర్' కావాలనే లక్ష్యం!



సాధారణంగా పేద కుటుంంలోని సంపాదన అంతా రోజూ వారి ఇంటి ఖర్చులకే సరిపోతుంది. అరాంటి పరిస్థియలో ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం వస్తే వైద్య ఖర్చులు కుటుంబానికి భారంగా మారతాయి. చిన్ననాటి నుంచే ఇలాలటి కష్టాలను దగ్గరగా చూసిన ఓ యువకుడు, పేదలకు వైద్యం అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో కష్టపడి చదివి వైద్యుడిగా ఎదిగారు. అలా గత ఐదేళ్లుగా చిన్నారులకు ఉచిత వైద్యం అందిస్తూ ఎందరో కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు.

తమిళనాడులోని దిండిగల్ జిల్లా గుజ్జిలియంపరై తాలూకాలోని పన్నెక్కులం గ్రామానికి చెందిన రామమూర్తి, వల్లియమ్మల్ దంపతులకు ముగ్గురు కుమారులు. వారిలో చిన్నవాడైన ఆదిమారిముత్తు చిన్నప్పటి నుంచే డాక్టర్ కావాలని కలలు కున్నారు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి ఆయన లక్ష్యానికి పెద్ద అడ్డంకిగా ఉండేది. తల్లిదండ్రులు ఉపాధి హామీ పథకంలో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. 2015లో కె.రామనాథపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఆదిమారిముత్తు 1,200 మార్కులకు గాను 1,165 మార్కులు సాధించారు. అలా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

### ఉపాధ్యాయుల సహాయంతో ఎంబీబీఎస్

## యూపీఎస్సీ ప్రిలిమ్స్ ఫలితాల విడుదల - 13,343 మంది అర్హత!

### ప్రిలిమ్స్‌కు 5.49లక్షల మంది హాజరు - మొత్తం 1016 పోస్టులు




యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలయ్యాయి. మే 24న జరిగిన ఈ పరీక్షకు రికార్డు స్థాయిలో 8,19,372 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 5.49 లక్షల మంది హాజరయ్యారు. ఇయిలో 13,343 మంది అభ్యర్థులు మాత్రమే మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా సివిల్ సర్వీసెస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ లో మొత్తం 1016 పోస్టులను భర్తీ చేయనున్నారు.

ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అఖిల భారత సర్వీసు పోస్టుల భర్తీ కోసం యూనియన పబ్లిక్ కమిషన్ గతం నెల 24న పరీక్ష నిర్వహించింది. దాదాపు 5.49లక్షల మంది హాజరు జగా వారంతా ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష 2026' ఫలితాలు ఎప్పటిసీ పరీక్ష ముగిసిన మూడో వారంలోనే వెల్లడించడం విశేషం.

### ఫలితాల పీడీఎఫ్ డౌన్‌లోడ్ చేసుకోండి ఇలా

- యూపీఎస్సీ అభ్యర్థులు ప్రిలిమ్స్ ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోదానికి ముందుగా యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ upsc.gov.in ను సందర్శించండి.
- హోమ్‌పేజీలో పైన కనిపించే 'Examination' (ఎగ్జామినేషన్) క్లిక్ చేసి 'Active Examinations' (యాక్టివ్ ఎగ్జామినేషన్స్) ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత తెరపై కనిపించే వివిధ పరీక్షల జాబితాలో 'Civil Services (Preliminary) Examination, 2026' లింక్‌ను క్లిక్ చేయాలి.
- ఇప్పుడు 'Written Result' ఆప్షన్ పక్కన కనిపించే పీడీఎఫ్ ఫైల్ ఎంచుకోవాలి.
- కంప్యూటర్ లేదా లాపేటాప్‌లో చూసేవారైతే Ctrl+F (Find) షార్ట్‌కట్ కీని ఉపయోగించి మీ రోల్ నంబర్‌ను టైప్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చు.
- మొబైల్‌లో చూస్తున్నట్లయితే పీడీఎఫ్ పైన సెర్చ్ బార్‌లో మీ రోల్ నంబర్ నమోదు చేసి ఫలితం తెలుసుకోవచ్చు.

**మెయిన్స్‌లో అర్హత సాధించిన వారిలో కేవలం 7.6% మంది (13,343 మందిలో 1,016 మంది) మాత్రమే ఎంపికవుతారు.**

## ఇండియాలో టాప్ యూనివర్సిటీలు - NIRF తాజా ర్యాంకింగ్స్ ఎలా ఉన్నాయంటే!



nirf

(నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకింగ్‌లు ఇటీవల విడుదలయ్యాయి. వీటిలో ఢిల్లీ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం బనారస్ హిందూ విశ్వవిద్యాలయం భారతదేశంలోని టాప్ 10 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో స్థిరంగా స్థానం సంపాదించాయి. బోధన, పరిశోధన, గ్రాడ్యుయేషన్ ఫలితాల ఆధారంగా పోటీలో నిలిచయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను గుర్తిస్తుంది. తద్వారా ప్రామాణికమైన గుర్తింపు కల్పిస్తుంది. నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ కీలకమైన కొలమానం అని చెప్పుకోవచ్చు. జేఎన్‌యు గతేదాదితో పోలిస్తే రెండు స్థానాలు మెరగుపర్చుకుంది. పరిశోధన, ఫలితాల విభాగంలో గణనీయమైన మార్పు కనిపించింది. గ్రాడ్యుయేషన్ ఫలితాలు, మౌలిక సదుపాయాలను ఉన్నతీకరించడం వల్ల బీహెచ్‌యు తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

## దోస్త్ మూడో విడత కౌన్సెలింగ్‌లో మార్పు

DOST

డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడో విడత వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 21 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 16 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని, 25న సీట్లు కేటాయిస్తామని వెల్లడించారు.

| ముఖ్యమైన తేదీలు | |
|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | జూన్ 21 వరకు |
| వెబ్ ఆప్షన్లు | జూన్ 16 నుంచి 22 వరకు |
| సీట్ల కేటాయింపు | జూన్ 25 |